


# ఫేర్‌వెల్ మై ఫ్రెండ్

చెళ్లారి శ్రీ రాజేశ్వరరావు

(గత సంచిక తరువాయి)

ఇక్కడే ఉండడానికి మొదట్లో అతడు చాల ఇబ్బందిపడ్డాడు. ప్రొఫెసర్‌గారు వచ్చాక ఏదయినా అపార్థం చేసుకుంటారేమో ! హాస్టల్‌లో వుండడానికి ప్రయత్నించాడు. కాంచన ఒప్పుకోలేదు.

"ఇదేం అమ్మమ్మల కాలం కాదు" అంటూ కొట్టిపడేసింది.

కాంచన వ్యక్తిత్వం సెలయేటి గల గల లాంటిది. దాన్ని తట్టుకోవడం రవికి కష్టంగానే వుంది. ముడిచిపెట్టుకుని కూర్చునే అతడిపై ఆమె ప్రభావం కనిపించింది. ఆమెకి అనుబంధంగా మారక తప్పలేదు. జీవితమంటే పుస్తకాలే కాదని యింకా ఏదో తెలియనిది వుందని నెమ్మదిగా అర్థమవ్వసాగింది.

"చీకటితోనే అన్నం తింటే ఎలా వుంటుందండీ ?"

[illegible]
లేదు. అయినా "ఏం ఆకలివేస్తుంది చెప్పండి ?'' సమాధాన మిచ్చాడు.

"ప్రతిదానికీ ఓ టైం వుంది కదా ! సరిగ్గా యిప్పుడు మీరు చేస్తున్న పని కూడా అలాంటిదే ! ప్రొద్దుటనుంచీ పుస్తకాలతో కుస్తీ పట్టారు కదా... సాయంత్రమైనాకా స్త మనసుకి విశ్రాంతి యివ్వకూడదూ !"

రవి పుస్తకం టేబిల్‌మీద పెట్టాడు.

"అన్నీ మీకు ఎవరో చెబితేగాని తెలియదు. రండి కాస్సేపు క్యారమ్స్ ఆడుకుందాం........." అంది క్రిందికి దిగుతూ !

''నాకు బాగా రాదండీ !"

"నాకు వచ్చా ఏమిటి ? ఏదో కాలక్షేపం. ఆకాశం ముసురుబట్టి వుంది కదా, ఎక్కడికి వెళతాం ? వర్షం వస్తే విశాఖ బంగాళాఖాతమే."

కాంచన బోర్డు సిద్ధం చేసింది. మొదటి బోర్డు ఆమె గెలిచింది. "మీరు బలవంతంగా ఆడుతున్నారు. మీ మన సంతా పుస్తకాలమీద వుంది. లోపల తిట్టుకుంటూ వుంటారు...వద్దు బాబూ ...వెళ్లండి" కుర్చీలో కోపం నటిస్తూ కూర్చుంది.

రవి భయపడుతూ "బాగా ఆడతా నండి" అన్నాడు. కాంచన కోపంచూసి బెదిరిపోయాడు.

కిరణం కలక్టరుతో మాట్లాడినట్లు మాట్లాడతారేమిటి? ఫ్రీగా వుండలేరూ!"

రవి రెండు బోర్డులు గెలిచాడు.

"చూశారా ! మీరు ఎందులోనైనా గెలుస్తారు......అన్నట్లు నాన్నగారు ఉత్తరం రాశారు. అందులో మూడొం తులు మీ గురించే. మీ చదువుకి సాయ పడినందుకు నన్ను మెచ్చుకున్నారు. నా స్టూడెంటు జాగ్రత్త అంటూ హెచ్చరిం చారు."

కామరాజుగారికి మనసులో ధన్యవాదా లర్పించాడు.

రవి యిక్కడికి వచ్చాక స్కూటర్ డ్రైవ్ చెయ్యడం నేర్చుకున్నాడు. తొమ్మిదింటికి కాంచనని ఫ్యాక్టరీ దగ్గర దింపేసి తను యూనివర్సిటీకి వెళ్ళి పోతాడు. సాయంత్రం ఆమెని పికప్ చేసుకు వచ్చేస్తాడు.

"ఏమిటో నా జీవితాన్ని మీ చేతుల్లో పెట్టేశాను." ఆ రోజు కాంచన కాస్త పెందరాళే తెమిలింది. సిటీబస్ వున్నా గంట వెయిట్ చేసి రవి రాగానే ఎక్కింది.

రకరకాల ధ్వని వినిపించింది రవికి. "ఏమిటలా అన్నారు ?"

"మీరు యింటికి చేర్చేదాకా లైఫ్‌కి గ్యారంటీ ఏమిటి ?"

"అందుకే గదండీ జాగ్రత్తగా తీసుకువెళుతూంట."

"ఒంటెద్దు బండిలాగ."

"నిదానం ప్రధానం."

"రైలులా మీ రూటు మారదా ?"

"అంటే......"

"ఒక్కరోజయినా సరదాగా బీచ్‌కి వెళదామన్నారా ?"

"మీరు చెప్పందే."

"చెబితేగాని చెయ్యరా ? ఆ చొరవ లేదనండి."

"సారీ !"

కాంచన నవ్వేసింది. "మీకు చదివి చదివి తెలివి ఎక్కువైపోతోంది."

దసరాకి రవి యింటికి వెళ్లలేదు. వెళ్లాలనిపించలేదు. వెళ్ళి చేసేది మాత్రం ఏముంది ? ఇక్కడికి వచ్చాక ఇంటికి ఒక్కఉత్తరం మాత్రం రాసాడు.

కాంచనకి మద్రాసు పెళ్ళిప్రయాణం తగిలింది. ఆఫీసుకి నాలుగురోజులు సెలవు పెట్టింది.

"మీరు కూడా రాకూడదా రవి గారూ."

మెయిల్‌కి బయలుదేరారు. ఒకరోజు మద్రాసంతా చూసి పెళ్ళివారింటికి వెళ్ళారు. 'మొగుడ్ని తీసుకొచ్చావా ఏమిటే' ఓ ముసలమ్మ హాస్యమాడింది.

కాంచన మందహాసం చేసింది.

రవి ఉలిక్కిపడ్డాడు, కాంచన, ఏమయినా ఫీలవుతుందని. ఆ ముసలమ్మమీద కోపం ముంచుకు వచ్చింది.

-పెళ్ళాలే !

"చూశారా నేను రావడంవల్ల ఎంత యిబ్బందయిందో. ఆ ముసలమ్మ అన్న దానికి నేను చెప్పుకుంటాను క్షమార్పణ." తిరుగు ప్రయాణంలో అన్నాడు.

కాంచన వీక్లీమూసి "ఏమందబ్బా..." అంది కొంటెగా.

రవి తడుముకున్నాడు. "అదేనండీ ...అదే..."

"నాకు మతిమరుపుజాస్తి సుమండీ."

రవి చెప్పడానికి సంకోచించాడు.


"మీకూ జ్ఞాపకం లేదా ?" రవి ధోరణి చూసి మరింత ఏడిపించబుద్ధయింది ఆమెకి.

"చెప్పడంలేదు కాని మీరూ బాధపడే ఉంటారు. మన ముసలివారికి పెళ్ళి సబ్జెక్టు తప్ప మరొకటి దొరకదండీ."

"పాత జ్ఞాపకాలు వారిని బాధిస్తుంటాయి. అందుకే అలా వాగుతారు. ఆ ముసలమ్మంటే నాకేం కోపం రాలేదు. సరదా వేసింది —"

సరదా ? రవి ఆమెలోకి తొంగి చూశాడు. అంటే...తాత్పర్యం అతడికి బోధపడింది. కాని సందేహాలు, భయాలు కూడ వుక్కిరిబిక్కిరి చేశాయి. మరోవైపు అంతరంగం అదృష్టానికి సంబరపడిపోతోంది.

స్టేషన్‌లో దిగుతూంటే ట్రాలీమీద-



తూలిపడింది కాంచన. కుడికాలు బెణికింది. ఎత్తుకుని టాక్సీలో కూర్చో బెట్టాడు.

కాంచన నాలుగురోజులు బెడ్ మీదే గడిపింది. రవి సెలవు పెట్టి కూర్చు న్నాడు ఆమె అవసరాలు చూస్తూ.

"ఏ నర్సింగ్ హోంలో నైనా చేరతాను. మీ కెందుకు శ్రమ?"

"ఆమాత్రం శ్రమపడకూడదా?"

"మీ చదువు పోవడంలేదూ?"

"మీ కంటె చదువు ముఖ్యంకాదు"

"మారారు పూర్తిగా. క్రెడిట్ గోస్ టు కాంచనా!" కిలకిల నవ్వింది.

రెండేళ్ళు గడిచాయి. డిసెంబరులో అనంతయ్యా వచ్చాడు కొడుకు దగ్గరికి. తండ్రి రావడం ఆశ్చర్యంగా వుంది. కాని సాదరంగా ఆహ్వానించాడు. కాంచనకి పరిచయం చేశాడు.

ఆ రోజు వంటమనిషి రాలేదు. పలకరించి కాంచన వెళ్ళిపోయింది. అనంతయ్యా యింటిదగ్గర విషయాలు చెబుతూంటే రవి వింటూ కూర్చు న్నాడు. తండ్రి కేవలం ఒక పరిధి లోనే మాట్లాడటం రవి గుర్తించాడు. తండ్రిలోని చైతన్యాన్ని చూసి మళ్ళీ వ్యాపారంలో నిలదొక్కుకున్నా డనిపిం చింది. రవికి తండ్రి దగ్గర ఏమాత్రం చనువు లేదు. స్వతంత్రించి మాట్లాడ లేడు

అనంతయ్యా కొడుకు చదువు విషయం రెండుమూడుసార్లు ఎత్తాడు. కామరాజుగార్ని ఘనంగా మెచ్చు కున్నాడు.

అనంతయ్యా తీరికగా చుట్టకాల్చి రవి దగ్గరికి వచ్చాడు. "మీ మామయ్యా సంబంధం చెయ్యడానికి తొందరపడుతు న్నాడు......ఈ నెలలో ఒకటో రెండో

ఎందాకా వేచి వుండమంటాం చెప్పు ?"

"మధ్యలోనా ...... అసంతృప్తిగా అన్నాడు. వరండా చివరకి చూశాడు కాంచన వుందేమోనని ఆమె కనిపించ లేదు.

"ఇంక మూడునెలలేగా చదువు పరశురాం నువ్వు కోరిన వుద్యోగం వేయిస్తాట్ట "

పెళ్ళి ఒక వ్యాపారం. అందరి పట్టుదల లాభాలు పిండుకుందామని. జీవిత భాగస్వామి ఎన్నిక విషయంలో డబ్బు, యితర సర్దుబాట్లు ప్రాముఖ్యం వహించడం రవికి నచ్చలేదు. రవి సంగతి తెల్సు కాబట్టి అనంతయ్య పూర్తిగా చెప్పలేదు.

మేనరికమైనా పదిహేనువేలు కట్నం వస్తుందని, దాన్ని వ్యాపారంలో తిప్పుదామని అనంతయ్య ప్లాను. అందుకే బయలుదేరి వచ్చాడు.

రవికి మేనక మనసులో కనపడింది ఆమెది చక్కటి రూపం. వంకపెట్ట డానికి వీల్లేదు. చక్కగా పాడుతుంది కూడ. ఆమెని చూసి నాలుగేళ్ళు కావస్తోంది.

"ఏమిటి మాట్లాడవ్ ?"

"ప్రస్తుతం చేసుకోను పెళ్ళి." ఉగ్గబెట్టుకుని చెప్పాడు.

కొడుకుని చూసి అనుమానంగా చేసుకుంటావా ?"

"జీవితంలో స్థిరపడేదాకా..."

"వాళ్లని ఆగమంటావ్ ?" తన ప్రగతి ఆగిపోతోందని తెల్సి అనంతయ్యకి ఆవేశం ముంచుకు వచ్చింది.

"మామయ్యలాంటి వాడికి అల్లుడ్ని వెతకడం ఎంతసేపు ?"

"మేనకని నువ్వు చేసుకోవూ..." వితర్కించుకుంటూ అడిగాడు. కొడుకు తనమీద ఆధారపడి లేడని గుర్తువచ్చి శాంతం తెచ్చుకున్నాడు.

రవి మాట్లాడలేదు.

"నీ దారి నువ్వు చూసుకున్నావ్... మా బాధలు నీ కెందుకులే ? నీలాంటి వాళ్ళు ఏరు దాటాక తెప్ప తగలే స్తారు" బాధగా అన్నాడు.

"నాన్నా."

"అలా పిలవకు నన్ను. ఏదో చెయ్యి ఆసరా అవుతా వనుకున్నాను. అది కలని తెల్సిపోయింది. యిప్పుడేదిస్తే మాత్రం ఏమిట్లే ?"

రవి తండ్రిని అనునయించాడు. తనని అర్థం చేసుకోమన్నాడు. ఉద్యోగం రాగానే నెల నెలా డబ్బు పంపిస్తానన్నాడు.

నువ్వు ఉద్యోగం చేసేటప్పటిదాకా నోరు తెరుచుకుని కూర్చోమంటావా ? వచ్చినా ఏమాత్రం పంపిస్తావ్ ?

ఎన్నాళ్ళు పంపిస్తావ్ ? వేలూ లక్షలూ యివ్వరుగా నీకు జీతంగా...రవీ నా మాట విను. మేనకని పెళ్ళిచేసుకుంటే మనందరి సమస్యలు తీరతాయి." అనంతయ్య ఓర్పుగా చెప్పాడు.

తండ్రి వరుస చూసి 'అలాగే' అనాలనిపిస్తోంది. కాని యిది జీవిత సమస్య. మరి కాంచన ? ఆమెని పోగొట్టుకోవడం మాటలా ?

"క్షమించాలి. యింతకంటె ఏం చెప్పలేను" రవి పుస్తకం అందుకున్నాడు.

అనంతయ్యకు ఓర్పు నశించింది. కొడుకుని తిట్టాడు. ఆవేశంగా కేకలు వేశాడు. రవి మాట్లాడలేదు. అనంతయ్య సంచీ పుచ్చుకుని ప్రయాణమయ్యాడు. 'ఈ రాత్రివేళ ఎక్కడికి కెళతారు ?' రవి ప్రాధేయపడ్డా ఆగలేదు.

వీధి దీపం కాంతిలో దూరమైపోతున్న తండ్రిని చూస్తూ అచేతనంగా నిలబడ్డాడు, అలా చాలా సేపు.

చేతి స్పర్శకి వులిక్కిపడ్డాడు.

కాంచన !

ఆమె ముందు తల ఎత్తుకోలేకపోయాడు. తొందరగా తన గదిలోకి వెళ్ళిపోయాడు.

కాంచన మరునాడు కాఫీ యిస్తూ "రాత్రి మీరు నిద్రపోయినట్లు లేదు" అంది.

"నాన్న నన్ను అర్థంచేసుకోలేదు.'

"పోనీ మీరు ఆయన్ని ఎందుక అర్థంచేసుకోలేదు ?''

''అంటే..."

"మేనరికం చేసుకోవచ్చుగదా ?"

"నా పెళ్ళి నా యిష్టం" కొంచెం కోపంగా అన్నాడు.

''ఎవర్నయినా ప్రేమించారా ?"

"రవి మాట్లాడలేదు. అక్కడ్నుంచి లేచిపోయాడు.

* * *

కాంచన లాన్ లో ఈజీచైర్‌లో పడుకుని ఏదో నవల చదువుకుంటూంది. తలంటువల్ల శిరోజాలు రెపరెప లాడుతున్నాయి. కాషాయిరంగు ప్రింటింగ్ చీరలో నీరెండలో కాంచనంలా మెరిసిపోతోంది. రవి వెనకనుంచి వచ్చి కళ్ళు మూశాడు.

"ఎవరో చెప్పుకోవాలి ?"

"ఏమిటి రవీ అల్లరి..." చేతులతో విడిపించుకుంది.

"మీ కోసం ఫ్యాక్టరీదగ్గర పడిగాపులు పడి కూర్చుంటే...యిక్కడ హాయిగా నవల చదువుకుంటున్నారా ?"

"ఈవెనింగ్ బ్రేక్......సాయంత్రం దాకా వెయిట్ చేయనా ?"

"నిరీక్షణలో మధురిమ వుంది."

"ఐసీ"కాంచన పుస్తకంలో పడింది.

రవి కాస్సేపు మౌనంగా కూర్చున్నాడు. కాంచన హావభావాలు కొత్తగా

వున్నాయి మూడ్ బాగోలేదని వెళ్లిపోయాడు.

మర్నాడుదయం తొమ్మిదింటికి స్కూటర్ ఎక్కి హారన్ కొట్టాడు.

"రావాలి...టైం చాలదు."

కాంచన గుమ్మం దాకా వచ్చి "మీరు వెళ్ళిపొండి ఆఫీసునుంచి కారొస్తుంది" అంది.

"మీ స్టేజి మారింది."

"మీది మారలేదా ?" తీక్షణంగా చూసి లోపలికెళ్లిపోయింది.

కాంచన వాలకం చూసి బిత్తరపోయాడు. కోపం వచ్చినట్లుందే. తన వల్ల పొరపాటు ఏమయినా జరిగిందా ? రవి ఆగి లోపలికెళ్ళాడు.

"నేనేమయినా పొరపాటు చేశానా ?"

"ఎందుకనుకుంటున్నారు" కాంచన ట్రాన్సిస్టర్ సౌండ్ తగ్గించింది.

బయట కారు ఆగింది. కాంచన ఏం మాట్లాకుండా హైహీల్సు చప్పుడు చేస్తూ కారెక్కింది. రవికి ఆశాభంగం లాంటిది కల్గింది.

రెండ్రోజులు యిలాగే గడిచాయి.

"మీ రుపయోగించుకోనప్పుడు స్కూటర్ ఎందుకు నాకు ? సిటీబస్‌లో వెళతాను." ఆ రాత్రి భోజనాల దగ్గర చెప్పాడు.

"మీ యిష్టం..." పొడిగా అంది.

ఆమె తనని బలవంతం చేస్తుందని వూహించాడు. కాంచనలో కనిపిస్తున్న మార్పు ఉక్కిరిబిక్కిరి చేస్తోంది.

ఇంట్లో వుంటున్నా యిద్దరూ కల్సుకునే సన్నివేశాలు తక్కువైపోతున్నాయి. కాంచన తన మకాం క్రిందికి మార్చివేసింది. చొరవగా అతడు వచ్చినా కాంచన ముభావంగానే మాట్లాడుతోంది.

ఆ రోజు ఆదివారం. మంచి యింగ్లీషు పిక్చర్ వుందని విశ్వం బలవంత పెడితే రవి బయలుదేరాడు.

హాలు దగ్గర లౌంజ్‌లో కాంచన కనిపించింది. ఆమె ప్రక్కగా గ్వాలియర్ సూటింగ్‌లో ఓ యువకుడున్నాడు. రవి తల తిప్పుకున్నాడు. కాని కాంచన పిలిచింది.

"మీట్ మిస్టర్ చక్రపాణి, మై ఛీఫ్" అంటూ పరిచయం చేసింది.

చక్రపాణి ఆప్యాయంగా భుజం తట్టాడు. "మీ గురించి కాంచనగారు చెప్పారు ? ఎలా సాగుతోంది చదువు?"


"ఫర్వాలేదు."

విశ్వం దగ్గర కొచ్చి "సారీ ఫ్రెండ్ ...మా ఫాదర్ వచ్చారట్ట" అని చెప్పి వెళ్ళిపోయాడు. రవి తాను వారి మధ్య వుండటానికి యిబ్బందిపడ్డాడు.

కాంచన మార్పుకి కారణం యిది మాట !

"వస్తానండీ !"

"భలేవారే...మీ ఫ్రెండ్ వెళ్ళిపోతే



మీరూ వెళ్ళిపోవాలా ? ఈ క్షణం నుంచి ఉయార్ ఫ్రెండ్స్ "

చక్రపాణి కలుపుగోరుతనాన్ని ఖండించలేకపోయాడు. ముగ్గురూ థియేటర్‌లోకి నడిచారు. పరిచయం చేశాక కాంచన మరి మాట్లాడలేదు. సినిమా జరుగుతున్నంతసేపూ నవ్వుతూ చక్రపాణితో ఏదో మాట్లాడుతూండడం గమనించాడు.

ఆరింటికి సినిమా అయిపోయింది. చక్రపాణి కారు బాక్ చేసుకుని వచ్చాడు. కాంచన మాత్రం నిలబడి వుంది.

"రవిగారేరి ?"

"వెళ్ళిపోయినట్లున్నాడు." అంది ఎక్కుతూ.

వందగజాల్లో రవి రోడ్డు మీద కనిపించాడు. స్లో చేశాడు. "ఏ మహానుభావా! చెప్పకుండా చెక్కేస్తున్నారు... ఎక్కండి."

"ఫర్వాలేదండి......సాయంత్రం నడవడం నాకు హాబీ."

"మా కోసం యివాళ వాయిదా వెయ్యండి."

రవికి ఎక్కక తప్పలేదు. కాంచన దూరంగా జరిగింది. తను రావడం కాంచన కిష్టంలేదు.

"లోపలికి రండి......టీ తీసుకుని వెళుదురు గాని" దిగుతూ అంది కాంచన.

"వద్దండీ...టాటా...టాటా మిస్టర్ రవీ !" కారు ముందు కెళ్ళింది.

కాంచన గేటు దగ్గరే నిలబడింది. "చక్రపాణి గారిని గురించి మీ కేమని పిస్తోంది ?"

"మనుషుల్ని అంచనావేసే నేర్పు నాకు లేదు." కటువుగా అన్నాడు.

"వుందేమో అనుకున్నాను." వెటకారం నవ్వు.

"వున్నదే మ రి చి పో యా ను." కోపంతో మూల్గాడు.

"పాపం."

"మనుషులు మారిపోతూ వుంటే మరచిపోక ఏం చెయ్యం?"

కాంచన ముఖం కోపంతో వివర్ణ మయింది.బిరువుగా అడుగు లేసుకుంటూ లోపలికి నడిచింది.

ఆ రాత్రి రవికి పుస్తకం పట్టుకున్నా చదువు సాగలేదు. దృష్టి కాంచనమీదా, చక్రపాణి మీదా వుంది. కాంచన ప్రవర్తనకి గుండెలు మండిపోతు న్నాయి. ఆ తరంగం జ్వాలలు కురిపిస్తోంది. ప్రత్యక్షంగా ఆమెతో యుద్ధానికి వర్తమానం వారిస్తోంది. ఆలోచించేకొద్దీ యిదంతా వ్యర్థమనిపి స్తోంది. కాంచన గురించి ఎందుకు బాధపడాలి?

తను యిక్కడికి చదువుకోసం వచ్చాడు. అదే ముఖ్యం. కాంచనతో పరిచయం దానివల్ల జరిగిందే ఆమె ఎలావుంటేనేం? ఎలా ప్రవర్తిస్తేనేం?

ఈ వైరాగ్యం అతడికి ధైర్యాన్ని యివ్వలేదు. కాంచన తొలిరోజుల్లో చూపించిన అనురాగం, ఆకర్షణ గుర్తు కొచ్చాయి. మనసు వాటిని కోరుతు న్నాయి.

కాంచనని తను ప్రేమిస్తున్నాడా?

ఇన్నాళ్ళు ఆమె కూడ ప్రేమించిం దనాలా?

అడిగితే ... ఛీ ... తన వ్యక్తి త్వాన్ని చంపుకోలేడు. కాంచన తనని తరిమేసే సన్నివేశంలో 'నన్ను ప్రేమిం చడంలేదా?' అని అడగటమా?

చక్రపాణిమీద అతడికి కోపం రేగ లేదు. పైగా సానుభూతి కలిగింది. ఆమె ఆకర్షణలోపడి ఆరాధించడం నేర్చు కున్నాక విదిలించికొడుతుందని అతడికి తె లి య దు. పూర్ ఫెలో! తనకి వారసుడు.

ఆలోచనలో ఎప్పటికో నిద్రపట్టింది. లేచేటప్పటికి పావుతక్కువ తొమ్మి దయింది కంగారుగా స్నానంచేసిబట్టలు వేసుకుని క్రిందికి వచ్చాడు.

డైనింగ్ టేబిల్ ముందు కూర్చు న్నాడు. వంటమనిషి నాయర్ భోజనం వడ్డించలేదు. కాఫీ తెస్తూ ఈ రోజు అమ్మగారు పుట్టినరోజు బాబూ ...... స్పెషల్ మూలంగా ఆలస్యమవుతుంది." చెప్పాడు.

"పార్టీ వుందా?"

"వుందేమోనండి. ప్రొద్దుటే చక్రపాణి గారు వచ్చారు. ఇద్దరూ బజారుకి వెళ్ళారు."

కాఫీ రెండు గుక్కల్లో త్రాగాడు. హాల్లో నుంచి మాటలు వినవస్తున్నాయి. కాంచన, చక్రపాణి వచ్చినట్లున్నారు.

"పుట్టినరోజంటే పెద్దపార్టీ వుందను కున్నాను."

"ఆశాభంగ మయిందా......సారీ. ఈసారి ఆత్మీయుడ్నే పిలవాలను కున్నాను."

"ఎవరా అదృష్టవంతుడు ?"

"డైమండ్ రింగ్ యిచ్చినవాడు."

"చక్రపాణి మాట."

"కాంచన నవ్వు బిగ్గరగా వినిపించింది.

"రవిగారు యింకా లేవలేదా ?" చక్రపాణి తన ప్రసంగం తేవడంతో రవి వెళ్ళే ప్రయత్నం విరమించాడు.

''రాత్రల్లా పుస్తకాలు నమిలేసి వుంటాడు."

కాంచన వ్యంగ్యం.

"అ కసి వుండాలి."

"లోకజ్ఞానంలేని చదువెందుకు ? అసలు నాకు చదువంటే తలనొప్పి. డాడీ పోస్టుగ్రాడ్యుయేషన్ చదువమన్నా నేను అంగీకరించలేదు."

"అన్నట్లు మీ ఫాదర్ ఎప్పుడు రావడం ?"

"కొంపకీసి మళ్ళీ పొడిగిస్తారేమో ...వచ్చెయ్యమని రాశాను. ఏప్రిల్లో వచ్చేస్తారు."

"రాగానే..."

"ఏమిటి ?"

''కాంచనమాలగారి కళ్యాణం."

ఇద్దరి నవ్వులూ

''నీ పుట్టినరోజునాడు మాటలతో కడుపు నింపేలా వున్నావు."

''సారీ...రండి టిఫిన్ చేద్దాం."

వాళ్ళకి కనబడకుండా తప్పుకుందా మనుకున్నాడు రవి కుదరలేదు. చక్రపాణి పలకరించాడు ''మార్నింగ్!"

అతడ్ని చూసి కాంచన వులిక్కిపడింది

''నాయర్" గ్లాసు చప్పుడు చేస్తూ కేక పెట్టింది. నాయర్ టిఫిన్ పట్టుకు వచ్చాడు.

''రవిగారూ ! కా చన ఛీఫ్లీ ట్రిప్ వేసింది. మీరు కూడా పాల్గొంటే సంతోషంగా వుంటుంది" చక్రపాణి చెప్పాడు.

''నేనెందుకండీ !"

''ఆయనకి పరీక్షలు ... చదువుకోనీండి" కాంచన టిఫిన్ అందుకుంది.

తన వునికి కాంచనకి యిబ్బంది కలిగిస్తోంది. తనని చూడగానే ఆమె చాల సీరియస్గా మారిపోతోంది.

"మరోసారి వెళదాంలెండి"అన్నాడు వెళ్ళబోతూ.

"రోజూ కాంచనగారి పుట్టిన రోజు లొస్తాయా."

"జరుపుకునే స్తోమత వుంటే రోజూ పుట్టినరోజే."

"భలే చెప్పారు. ఒక్క క్షణం వుండండి. కారులో వెళ్ళిపోదాం. యూనివర్సిటీలో ఓ పని కూడ వుంది."

"ఈ రోజు మీ పనులన్నీ కాన్సిల్ చేసుకోవాలని చెప్పానా ?'' కాంచన కృత్రిమ కోపంతో అడిగింది.

"చిత్తం ... మీ ఆజ్ఞ" చక్రపాణి నాటక ఫక్కీలో అన్నాడు.

రవి ఆ రోజు రాత్రిదాకా యింటికి రాలేదు. రావాలనిపించలేదు. భోంచెయ్యకపోయినా ఏమాత్రం ఆకలి లేదు.

రాత్రి పదింటిదాకా అక్కడా ఇక్కడా తిరిగి వచ్చాడు. పోర్టికోలో కారు కనిపించింది. చక్రపాణి వున్నాడు మాట.

నాయర్ తలుపు తీశాడు విసుక్కుంటూ. మంచి నిద్ర పాడుచేసినందుకు అతడికి తిక్కగా వుంది. ఇప్పుడు మళ్ళీ వంటింటికిపోయి వడ్డన చేయాలి.

"వడ్డించనా ?"

"వద్దులే" పైకి వెళ్ళిపోయాడు. "యజమానినిబట్టి పనివాళ్లు కూడ మారిపోతారా ఏమిటి ?"

రవి రెండుగ్లాసుల మంచినీళ్లు త్రాగి పుస్తకం అందుకున్నాడు. తల భారంగా వుంది. చదువు సాగడంలేదు.

డాబా మీదికి వెళ్లసాగేడు. ఆ దృశ్యానికి చివరి మెట్టుమీదే ఆగిపోయాడు.

పండువెన్నెల విరగ కాస్తోంది. కాంచన కేవలం లంగా, బాడీతో వుంది. వెన్నెల్లో ఆమె వెన్నలా మెరుస్తోంది. చక్రపాణి నడుంచుట్టూ చేతులు పోనిచ్చి దగ్గరికి లాక్కున్నాడు. కితకితలు బాబూ ! కాంచన నవ్వింది. చక్రపాణి ముద్దులవాన కురిపిస్తూ బ్రాసరీ విప్పాడు. కాంచన అతన్ని దగ్గరగా లాక్కుంది.

రవి క్రిందకి దిగిపోయాడు.

ఉదయమే కాంచన కాఫీ తీసుకు రావడం రవికి ఆశ్చర్యమైంది. ఆమెకేసి చూడకుండా అందుకున్నాడు.

"రవిగారూ !"

"చెప్పండి."

"మా ఫాదర్ బంధువులు కె.జి.హెచ్ లో ట్రీట్‌మెంటు కొస్తున్నారు. ఓ నెల పాటు మీరు ఎక్కడయినా......"

రవికి అర్థమైంది. "అలాగే"

"మధ్యాహ్నమే వస్తారు వాళ్లు"

"మరో గంటలో ఖాళీచేస్తాను."

"థాంక్యూ" కాంచన వెళ్ళిపోయింది.

ఖాళీచేద్దామని రాత్రే అనుకున్నాడు. కాంచన ఆలోచనతో చదువు సాగడం లేదు. ఆమెచేత చెప్పించుకోవడం చిన్నతనమైంది.

బంధువులు రావడం ఒక నెపం. తను వారి మధ్య అడ్డుగా వుండటం ఆమె కిష్టంలేదు. నిజాని కిది విశాలమైన భవనం. ఎంతమంది వచ్చినా ఆపుచేస్తుంది. కాంచన అసలుద్దేశ్యం తనని ఖాళీ చేయించాలని.

రవికి భవిష్యత్తంటే తిరిగి భయం పట్టుకుంది.

* * *

రవి సామాను విశ్వం గదిలో పడేశాడు. అక్కడ్నుంచే యూనివ



ర్సిటీకి వెళుతున్నాడు. రవి వాలకం చూసి విశ్వం అడిగాడు. తనేం చెప్ప లేదు. దగ్గర పదిహేను రూపాయల చిల్లర వుంది. నాలుగు రోజులు గడిచాయి. తర్వాత పస్తులు ప్రారంభ మయ్యాయి. ఎవరినైనా అడగడానికి నామోషి !

ఓ రోజు పోస్టాఫీసు దగ్గర చక్రపాణికి కనిపించాడు. చక్రపాణి కారు ఎక్కించుకుని పెద్ద హోటలు ముందు ఆపాడు. బిజినెస్ రిప్రజెంటే టివ్ గురించి అందులో ఓ రూం బుక్ చేశాడు. అతడు యింకా రాకపోవడంతో ఆ గదిలోకి పోయి కూర్చున్నారు.

చక్రపాణి టిఫిన్‌కి ఆర్డరిచ్చాడు.

''ఏం జరిగింది రవీ ! మీరు అక్క డ్నుంచి ఎందుకు వెళ్ళిపోయారు ?''

రవిని చూస్తుంటే ఆతడికి చాల జాలి వేసింది. మనిషి నీర్సంగా ఉన్నాడు. బట్టలు నలిగి ఉన్నాయి. ముఖంలో దైన్యం తొంగిచూస్తోంది.

''ఏం జరగలేదు.'' రవికి ఆ విషయం జ్ఞాపకం తెచ్చుకోవాలనిలేదు. వాటిమీద తెర దించుకున్నాడు.

''నాతో చెప్పకూడదూ !''

చక్రపాణి సంస్కారం బంధించి వేస్తోంది.

టిఫిన్ వచ్చింది. ''ఆల్‌రైట్... తిన్నాక మాట్లాడుకుందాం.''

రెండ్రోజుల తర్వాత తినే పదార్థం

చూడగానే రవికి ఆకలి విజృంభించింది. ఆ వరుస చూసి "నిన్న భోంచేశారా" అనడిగాడు.

లేదన్నట్లు తలూపాడు. చక్రపాణి సర్వర్‌ని పిలిచి నాలుగైదు రకాలు ఆర్డరిచ్చాడు.

"చాలండీ !...ఇంక ఆకలి లేదు" ముఖమాటంగా అన్నాడు.

చక్రపాణి సిగరెట్ వెలిగించి "మీ గురించి రెండు మూడుసార్లు కాంచనని అడిగాను. ఎక్కడికో వెళ్ళారని చెప్పింది." అని చెప్పాడు.

"పోనిద్దురూ."

"అది నేను వినకూడనిదా ?"

రవి జరిగింది చెప్పాడు.

"ఒకళ్ళ దయాధర్మంమీద ఆధార పడితే అలాగే వుంటుందండీ. అయినా నాలాంటి వాడికి చదువెందుకు చెప్పండి. ఇంతకంటె ఏ కూలిపనికో పోవటం మంచిది. ఒకరిచేత మాటలు పడక్కర్లేదు."

"పరీక్షలు దగ్గరపడ్డాక కాంచన యిలా ప్రవర్తించడం విడ్డూరం."

"బాగుందండీ! ఆవిడిష్టం. ముష్టి వెయ్యడానికి యిష్టం లేకపోతే పొమ్మని చెప్పమా మనమైనా ?"

"న్యూనతపరచుకోకండి."

రవి టిఫిన్ తిని టీ తాగాడు. చక్రపాణి సిగరెట్ ఆఫర్ చేస్తూ "ఇప్పుడేం చేద్దామనుకుంటున్నారు ?" ప్రశ్నించాడు

"ఇంటికెళ్లిపోతాను."

"నోనో......సిద్ధాన్నం మట్టిపాలు చెయ్యకండి."

"ఆధారం లేనప్పుడు ఆశమాత్రం ఎలా తెచ్చుకోనండీ?"

"మా యింట్లో వుండండి. అన్ని ఏర్పాట్లూ చేస్తాను."

రవికి కన్నీళ్ల వచ్చాయి. "థాంక్స్ పాణిగారూ మన మధ్య అంతగా స్నేహం లేకపోయినా ఆపదలో అడ్డు పడ్డారు. కాని...నా కా అర్హతలేదు. క్షమించండి."

"కాంచనలా వెళ్ళగొడతానని భయపడుతున్నారా ?"

"............"

చక్రపాణిని నమ్మలేకపోతున్నాడు. ఇతడివల్ల తన సంగతి కాంచనకి తెలుస్తుంది. అది తన కిష్టంలేదు. ఆమె నీడయినా భరించడానికి సిద్ధంగాలేదు తను

చక్రపాణి కోటుజేబులో నుంచి చెక్‌బుక్ తీశాడు. రెండువేలకి చెక్కు రాసిచ్చి "నా దగ్గర లేకపోయినా మీ యిష్టమొచ్చినచోట వుండి చదువు సాగించండి" అన్నాడు.

"మీ మంచితనం నాకు అర్థం కావడంలేదు."

చక్రపాణి నవ్వాడు.

"మీరు గొప్ప మనసుతో ఎవరూ చెయ్యలేని త్యాగం చేస్తున్నారు. కాని మీరు ఒక్క వుపకారం చెయ్యాలి.'' సందేహిస్తూ అన్నాడు.

''చెప్పండి."

"నా విషయం కాంచనకి తెలియ కూడదు..."

''ప్రామిస్'' నిశ్చలంగా అన్నాడు. రవికి ధైర్యం వచ్చింది.

రెండ్నెళ్ళపాటు రవికిపుస్తకాలే లోక మయ్యాయి. పరీక్షలు తృప్తిగా రాశాడు. ఆ సాయంత్రం చక్రపాణి రవి రూంకి వచ్చాడు.

"పరీక్షల అలసట మీ ముఖంలోనే కనిపిస్తోంది.''

''ఇది మీరు పెట్టిన భిక్ష.''

"నాటకం డైలాగులు మాట్లాడకండి. రండి మా యింటికి వెళదాం.''

రవి రెండునిమిషాల్లో తయారై కారెక్కాడు. దారిలో చక్రపాణి "తామరాజుగారు ఎల్లుండి వస్తున్నారు." చెప్పాడు.

"ఆయన దర్శనం చేసుకునే వెళతాను."

కారు గంటసేపు పరుగుతీసి మూడంతస్థుల పాత మేడముందు ఆగింది. చుట్టూ ఎత్తయిన ప్రహరీ వుంది. గ్రౌండ్ సిమెంట్ చేయబడింది. చెట్లు మాత్రం వున్నాయి.

ఇద్దరూ లోపలి కెళ్ళారు.

హాల్లో పాతికేళ్ళ అమ్మాయి కూర్చుని రేడియో వింటోంది. గులాబీ రంగు షిఫాన్ చీర, అదే రంగు బ్లౌజ్ వేసుకుంది. మెడలో లాకెట్. కళ్ళకి గ్లాసెస్ వున్నాయి. ఆమె పమిట చెదరడంవల్ల ఎత్తయిన వక్షాలు కనిపిస్తున్నాయి.

చక్రపాణి బూటుతో చప్పుడు చేసాడు.

"అన్నయ్యా!" సర్దుకుంటూ లేచింది.

"మధురిమ, మా చెల్లెలు" పరిచయం చేశాడు.

చక్రపాణి యిల్లంతా చూపించాడు. బాగా వున్నవాళ్ళని రవికి అర్థమైంది.

స్నానంచేసి పెరట్లో కబుర్లు చెప్పు కుంటూ కూర్చున్నారు.

మధురిమ కూడా పాల్గొంది.

ఆమె గుడ్డిదని తెలియగానే రవి నొచ్చుకున్నాడు. "స్పెషలిస్టుకి చూపించారా?"

"ఫారెన్ కూడా తిప్పాడు మా అన్నయ్య, నా గుడ్డి బతుక్కి వెలుగు తేడానికి. అన్నీ వృథా అయ్యాయి. అయినా యింకా ఆ డాక్టర్నీ ఈ డాక్టర్నీ తీసుకువస్తూనే వుంటాడు."

చక్రపాణి ఫోన్ రావడంతో లోపలి కెళ్ళాడు.

గదండీ." రవి అన్నాడు.

మధురిమ పుస్తకాల గురించి, రాజకీయాల గురించి అనర్ఘళంగా మాట్లాడటం రవికి ఆశ్చర్యంవేసింది.

"మధురిమగారూ ... కళ్లుండి నేనే అంధకారంలో ఉన్నాను. మీకు తెలిసిన విషయాలు నాకు తెలియవు."

"మా అన్నగారు యిద్దరు పియేలని బెట్టాడు. వాళ్ళు చదవడం, వాగడంతో నా మట్టిబుర్రలోకి ఎక్కాయి."

"అంత మంచి అన్నయ్య దొరకడం మీ అదృష్టం."

ఆ రాత్రికి రవి అక్కడే ఆగిపోయాడు. ఉదయమే ఇద్దరూ బయలుదేరారు. కారు చెడిపోయింది. చక్రపాణి దగ్గర కామరాజుగారి సైకిల్ వుండిపోయింది.

"మెకానిక్‌ని పంపుదాం...దీనిమీద వెళ్ళిపోదాం రండి."

"నేను డ్రైవ్ చేస్తా నాగండి...... స్కూటర్ మళ్ళీ ఎప్పుడెక్కుతామో !''

చక్రపాణి సిగరెట్ వెలిగించి వెనకాల కూర్చున్నాడు. రవి స్టార్ట్ చేశాడు. రెండుకిలోమీటర్ల ప్రయాణం సాగింది.

ఓ లారీ దూకుడుగా వస్తోంది. రవి కంగారుపడ్డాడు. వెనక ఆర్టీసీ బస్ హారన్ కొడుతోంది. లారీని తప్పించడంలో స్తంభానికి గుద్దేశాడు.

యాక్సిడెంటు విషయం మధురిమకి కాంచనకి తెలియచేయబడింది. రవి ఆందోళనగా చక్రపాణి బెడ్ దగ్గర కూర్చున్నాడు.

డాక్టరు పెదవి విరిచాడు.

చక్రపాణికి స్పృహ వచ్చింది. "......... పెళ్ళిచేసుకుంటావ్ కదూ. చెప్పు రవీ !"

"అది నా ధర్మం తప్పకుండా చేసుకుంటాను."

కాంచన అప్పుడే లోపలికి వచ్చింది. చక్రపాణి జీవితం సమాప్తం.

* * *

కామరాజుగారు వచ్చాక వారం రోజులపాటు సభలూ, సమావేశాలతో గడిచిపోయాయి. ఓ రోజు మార్నింగ్ వాక్ నుంచి వచ్చాక హాల్లో రామసుబ్బయ్య కనిపించాడు. పొలం విషయాలు మాట్లాడాక "కామరాజూ ! ఇంకా అమ్మాయి పెళ్ళిచేయవా...... జగదాంబ వుంటే ఈ పాటికి అల్లుడ్ని తేకుండా వుండేవాడివా ?'' అన్నాడు రామసుబ్బయ్య.

ఆయనలో కాంచన పెళ్ళి వేడి అందుకుంది. కాఫీ తెచ్చిన కాంచనతో ''అమ్మాయ్...యింక నీ పెళ్ళి ఆలస్యం చేయకూడదు. ఇప్పుడే రామసుబ్బయ్య చెప్పి వెళ్ళాడు...నీ దృష్టిలో ఎవరైనా వున్నారా?" సూటిగా అనేశారు.

"ఓ ... గుడ్ సెలక్షను...ఎక్కడుంటున్నాడు ?" కూతురు తన శ్రమ తగ్గించడం ఆయనకి సంతోషంగా వుంది. కాంచన పెళ్ళి విషయంలో పూర్తి స్వేచ్ఛ నిచ్చారు.

"సాయంత్రం తీసుకువస్తాను నాన్నగారూ !"

కామరాజుగారు తలూపారు.

కాంచనలో దిగులు వదిలిపోయింది. ఇన్నాళ్ళు తండ్రితో ఎలా చెప్పాలా అని మధనపడసాగింది.

తలస్నానం చేసి, నిన్న కొత్తగా కొన్న బాంబే డయింగ్ చీర కట్టుకుంది. ఆకాశం రంగంటే రవి కిష్టమని.

చక్రపాణి కలలో మనిషయ్యాడు. ఎంత వేగంగా తన జీవితంలో ప్రవేశించాడో అంత వేగంగానూ నిష్క్రమించాడు. తాను ప్రేమించానని రవి చెప్పివుంటాడు. అందుకే చివరగా తనని చేసుకోమని హెచ్చరించి వుంటాడు రవికి. తన ప్రవర్తనకి రవి దారుణంగా బాధపడి వుంటాడు. తను రవిని చాలా బాధపెట్టి వుంటుంది. చక్రపాణి పరిచయంతో రవి బొమ్మ చెరిగిపోయింది. అది తనకి ఆశ్చర్యంగానే వుంది.

ఇప్పుడు రవి ఏమంటాడో ...... అతడి కోపాన్ని ముద్దుగా భరించాలి. తప్పదు. రవి మరీ కృతఘ్నతగా ప్రవర్తించాడు.

దేరింది. తలుపులు వేసి వున్నాయి. కిటికీలోనుంచి చూసింది. రవి నిద్రపోతున్నాడు

గొళ్లెం చప్పుడు చేసింది.

"మీరా ? రండి......" మడత మంచంమీద బట్టలు తీసి, తాను పెట్టెమీద కూర్చున్నాడు.

కాంచన గది పరిశీలనగా చూసింది. విశాలంగా వున్న మంచం, పెట్టె తప్ప ఏం లేవు. అల్మారా రెక్కలపై బట్టలు వేసి వున్నాయి. పెరటివైపునుంచి చల్లటిగాలి వీస్తోంది.

ఎందుకొచ్చింది ? రవి ఆలోచనలో పడ్డాడు. కాంచన చాల దిగులుగా కనిపించింది. ఈ ట్రాజడీకి తనే కారణం. తను డ్రయివింగ్ చెయ్యకుండావుంటే చక్రపాణికి ఆపద సంభవించేది కాదేమో ?

రవికి ఆ రోజునుంచి అదే దృశ్యం ! కలవరం......ఒలికిపోయిన పాలయినా మనసు స్పందిస్తూనే వుంది.

"అచ్చు బ్రహ్మచారి గదిలాగే వుంది" అంది కాంచన నవ్వుతూ.

రవి కూడ నవ్వాడు. "నేను బ్రహ్మచారిని కాబట్టి."

"ఇంకెన్నాళ్ళు లెండి ......... నాన్నగారు రమ్మన్నారు."

"మొన్న వచ్చానండి. సింహాచలం వెళ్లారు."

"రవిగారూ! మిమ్మల్ని కష్టపెట్టి వుంటాను. క్షమిస్తారా?"

"భలేవారే ... కొండంత సాయం చేసి నన్ను గట్టు ఎక్కించారు. మీరు చేసిన సాయం మరువలేనిది."

అవి హృదయంలోనుంచి వచ్చిన మాటలేనని కాంచన గుర్తించింది. బెరుకు పూర్తిగా తీరిపోయింది.

"నాన్నగారు నాకు సంబంధాలు వెతుకుతున్నారు."

"గ్లాడ్."

"తన అల్లుడిగా స్టూడెంటునే ఎన్నుకున్నారు!"

"ఎవరండీ?"

"బడాయి......ఏం తెలియనట్లు. అద్దంలో చూసుకోండి. తెలుస్తుంది."

రవి గంభీరంగా లేచి నిలబడ్డాడు. "అంత అదృష్టం లేదండీ నాకు. మాష్టారుని నిరాశపరచడానికి విచారంగా వుంది."

"పెళ్ళి గురించి." వేడిగా అడిగింది.

"అది మీ విషయం కాదు. మధురిమ గురించి. తన గుడ్డిచెల్లెలిని చేసుకోమన్నారు. నా వల్ల ఆ కుటుంబానికి అన్యాయం జరిగింది. అందుకే ఒప్పుకున్నాను."

కాంచన ఉత్సాహం చల్లారిపోయింది. పగలు చీకట్లు ముసిరాయి. ఆశించిన రవి తనవాడు కాదు. "ఆ గుడ్డిదాన్ని చేసుకుంటావా?" అంది ఉక్రోషంగా.

కళ్ళున్న గుడ్డివాళ్ళకంటె మధురిమ నయం. ఆమె తన ఆస్తిచేత నాకు వెలుగు ఇచ్చింది. కొన్ని సుఖాలు కావాలంటే కొన్ని త్యాగాలు చెయ్యాలి. ఏనాడూ మీతో పెళ్ళి ప్రస్తావన తేలేదు. చక్రపాణికి మీ జీవితాన్ని అర్పించారు. అది విషాదంగా ముగియడం నాకు బాధగానే వుంది," అన్నాడు.

కాంచన శిలా విగ్రహంలా ఉండిపోయింది.

రవి శుభలేఖ యిచ్చాడు, "పెళ్ళికి తప్పక రావాలి సుమా" అంటూ.

---

పసిపాపలెందరో వనరాశిపాలు

కన్నకడుపుతీపి కడలికేం తెలుసు?

—తుఫాన్ సహాయనిధికి విరాళ మివ్వండి